
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 01
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# శ్రమజీవుల పండుగ....మేడే నేడే.....


**నెల్లూరు ప్రతినిధి, మూరం రెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**

**ప్రపంచ కార్మిక దినోత్సవం పోరాడితే పోయేదేమీ లేదంటూబానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ కార్మిక లోకం కీలక హక్కులు సాధించుకున్న దినం మే డే. శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న ఈ రోజు(మే 1)ను ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటాము .**









మే 1 అంటే 'మేడే'. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. ప్రపంచం మొత్తం మే డేని సెలవు దినంగా పాటిస్తారు.

కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేకున్నా 1886లో అమెరికాలోని షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు.మానవుడు చక్రం కనిపెట్టడం నాగరికత మార్పునకు, కాల క్రమంలో పారిశ్రామికీకరణకు దారితీయగా, కార్ల్ మార్క్స్ శ్రమదోపిడీని నిర్వచించిన తర్వాత కార్మిక పోరాటాలు, హక్కుల స్పృహక్రమంగా పెరుగుతూ వచ్చాయి. 'ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..' అని ఎలుగెత్తి చాటాడు కార్ల్ మార్క్స్.కార్ల్ మార్క్స్ నినాదం పోరు నినాదమై ప్రపంచ కార్మికులను ఆకర్షించింది. ఇదే స్ఫూర్తితో 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు శ్రమశక్తికి తగిన గుర్తింపు, పనికి తగిన వేతనం, పనిగంటల తగ్గింపు డిమాండ్‌తో పారిశ్రామికవేత్తలపై తిరగబడ్డారు. రోజుకు 18 గంటలు, 16 గంటలు పని చేయలేమని, బానిసత్వంతో బతకలేమని నినదించారు. ఈ పోరాటంలో నాటి పెట్టుబడిదారి(యజమాని) వర్గం కొందరు వందలాది మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నది. ఈ పోరాటం తర్వాతే ప్రపంచ కార్మికులు రోజుకు 8 గంటల హక్కును సాధించుకున్నారు. 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమా  ూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. నాటి అమరుల త్యాగానికి ప్రతీక 'మే డే'. ఏటా మే 1వ తేదీన 'ప్రపంచ కార్మికుల దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది. 1900 నుంచి 1920 వరకూ యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు.రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరొపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి.అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన కార్యక్రమాలకూ మే 1 వేదికగా మారింది. వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలూ మే డే నాడే ప్రాణం పోసుకున్నాయి.భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు, ఇతర ప్రదర్శనలనూ చేపడతాయి. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలూ మెరుగవ్వాలన్నది చాలాకాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా మారింది.

## జిల్లాలో ఎన్నికల బరిలో 129 మంది నెల్లూరు పార్లమెంటుకు 14 మంది

**- అసెంబ్లీ నియోజకవర్గాలకు 115 మంది అభ్యర్థులు**

**- అభ్యర్థులందరూ ఎన్నికల నియావళిని తప్పకుండా పాటించాలి**

**- సర్వీసు ఓటర్లందరూ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే వేయాలి**

**మే 2 నుంచి ప్రతి ఇంటికి ఓటరు సమాచార స్లిప్పులు అందజేస్తాం**

**పోలింగ్‌శాతం పెరిగేలా చర్యలు తీసుకున్నాం**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**

**- జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు : ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**



**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రధానఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తయి జిల్లాలో ఎన్నికల బరిలో 129మంది నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ వెల్లడించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని మీడియా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2లో

## మీ బిడ్డల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి

**-జులైలో రూ. 7000 పింఛన్**

**.... కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**... దొంతాలి జనసంద్రం..**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**మీ బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులై నెలలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు అందజేస్తారన్నారు. గత రెండు పర్యాయాలుగా నెల్లూరు రూరల్ నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 24 గంటలు ప్రజలకు అందుబాటులోనే ఉన్నానన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## అత్యంత పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**- మే 2 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం**

**- జనరల్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదౌరి,**



2లో...

## నగదు మద్యం అక్రమ రవాణా పై నిఘూ పెంచాలి

**- కలెక్టర్ హరి నారాయణన్**



2లో...

# నెల్లూరు నియోజకవర్గం

## మీ సపోర్ట్ మాకెంతో అవసరం

- న్యాయవాదులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం
- న్యాయవాదులకు సంక్షేమ నిధిని కేటాయిస్తాం
- టీడీపీ అధికారంలోకి వచ్చాక స్వర్ణయుగాన్ని తలపించేలా పనులు చేస్తాం
- న్యాయమిత్ర పేరుతో స్టైఫండ్ ఇస్తాం
- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు జిల్లా కోర్ట్ లో న్యాయవాదులతో భేటీ అయిన టీడీపీ నేతలు
- పాల్గొన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద రవిచంద్ర,కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి.



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**రానున్న టీడీపీ ప్రభుత్వం న్యాయవాదులు, పట్టభద్రులకు సంక్షేమ నిధిని కేటాయించి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా కోర్ట్ లోని న్యాయవాదులందరిని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. వారందరితో సమావేశమై... పలు విషయాలను చర్చించారు. పలువురు న్యాయవాదులు వారి సమస్యల్ని నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రానున్న టీడీపీ ప్రభుత్వంలో న్యాయవాదులను, పట్టభద్రులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక స్వర్ణయుగాన్ని తలపించేలా పనులు చేస్తామన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు మెడిక్లయిమ్ కింద రూ.5 లక్షలు, ప్రమాదభీమా కింద రూ.15 లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేస్తున్న తనను సిటీ ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర నిధులతో నెల్లూరును మరెంతో అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో మీ అందరి సపోర్ట్ మాకెంతో అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పట్టభద్రులు, పలువురు టీడీపీ ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టాలని కూటమి చూస్తోంది.

## -సామాజిక పాలన జగన్ తోనే సాధ్యం-

## కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**మత విద్వేషాలు రెచ్చగొట్టాలని టిడిపి కూటమి చూస్తోంది.సామాజిక పాలన జగన్ తోనే సాధ్యమని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు.2014లో పాదయాత్రలో 600 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు ఆరు కూడా అమలు చేయలేదని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిరుద్యోగులను, మహిళలను, రైతులను మోసం చేసి గద్దెనెక్కాడున్నారు.అబద్దాలకోరు చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదన్నారు..గత ప్రభుత్వంలో వందల కోట్లు చంద్రబాబుకు ముట్టజెప్పి దొడ్డిదారిన ఎమ్మెల్సీ పదవి తీసుకుని మంత్రి అయ్యారని నారాయణ ను విమర్శించారు

# జిల్లాలో ఎన్నికల బరిలో 129 మంది నెల్లూరు పార్లమెంటుకు 14 మంది

నామినేషన్ల ప్రక్రియ పూర్తయి ఎన్నికల బరిలో వున్న అభ్యర్థుల జాబితాను ప్రచురించినట్లు చెప్పారు. నెల్లూరుపార్లమెంటుకు 14 మంది, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 22 మంది, కావలిలో 13, ఆత్మకూరు 13, కోవూరు 13, నెల్లూరు సిటీ 15, నెల్లూరు రూరల్ 13, సర్వేపల్లి 13, ఉదయగిరి అసెంబ్లీనియోజకవర్గాల్లో 15 మంది మొత్తం 115మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు కలెక్టర్ వెల్లడిరచారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మేనెల 13న పోలింగ్ తేదీ అని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోగా పోలింగ్ జరుగు తుంనీ, సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్లలో ఉన్న ప్రతిఒక్కరికి ఓటువేసే ఆవకాశం కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకునేందుకు ప్రభుత్వం మే 13న లేబర్ హాలిడేగా ప్రకటించినట్లు చెప్పారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 126సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి వుంటుందని అభ్యర్థులకు సూచించారు.పోలింగ్‌కు 48 గంటల ముందు అన్ని హెూటళ్లు, లాడ్జీలను తనిఖీలు చేపడ్తామమని, జిల్లా బయట ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, రిట్కెల్ దుకాణాలు మూసివేయనున్నట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన ఎపిక్ కార్డుతో పాటు ఆధార్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, పింఛన్ ధ్రువపత్రం, సర్వీసు ఐడెండిటి కార్డు మొదలైన 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈమేరకు ప్రతిఒక్కరూ ఓటరు స్లిప్పుతో పాటు గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. మే 2 నుంచి ప్రతి ఇంటికి ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు.

**ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు**

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సర్వీసు ఓటర్లందరూ వారి నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్‌బ్యాలెటు ఓట్లు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటివరకు 19వేల ఫామ్%-%12 దరఖాస్తులు అందించామని, మరో రెండురోజుల్లో 3వేల ఫామ్%-%12లు అందించనున్నట్లు చెప్పారు. సుమారు 20వేల మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సర్వీసు ఓటర్లకు ఏ నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉంటే ఆ నియోజకవర్గ కేంద్రంలోనే ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే నెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంటుకు, అసెంబ్లీకు రెండు ఓట్లు వేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. 229 మంది అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న వారు మాత్రం వారికి కేటాయించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో మే నెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 5 గంటలవరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1712మందికి ఫామ్%-%12డి అందించామని, వీరు మే నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఒకసారి, 8 నుంచి 10వ తేదీ వరకు రెండువిడతల్లో ఇంటివద్దనే పార్లమెంటు, అసెంబ్లీకి రెండు ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు.

## జిల్లాలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

### - రూ.8.50 లక్షల నగదు, మద్యం సీజ్

### - జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్



**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. మంగళవారం నిర్వహించిన తనిఖీలలో రూ.8.50 లక్షల నగదు తో పాటు 39 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. అదేవిధంగా స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో 900 లీటర్ల సార్ అను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.154 మద్యం సీసాలను సీజ్ చేశామన్నారు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి, ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కందుకూరు రూరల్ పరిధిలో %=ం%.7,50,000, ఉలవపాడు పరిధిలో %=ం%.1,00, 000ల నగదు స్వాధీనం చేసుకున్నామని,అలాగే కలువాయి పరిధిలో-20, ఉదయగిరి-9, కావలి రూరల్-10, ఎస్ఈబి ఆధ్వర్యంలో తనిఖీల్లో 900 లీటర్లు ధ్వంసం చేశారన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధృవీకరణ పత్రాలను తనిఖీ అధికారులకు చూపించాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తుంటే సి-విజిల్ యాప్ కు తెలియజేయాలన్నారు. తనిఖీల సమయంలో వాహనదారులు తమ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## అత్యంత పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**నెల్లూరు ( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అన్ని ప్రక్రియలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి పోలింగ్ శాతం పెరిగేలా పర్యవేక్షించనున్నామని 117 - నెల్లూరు సిటీ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదౌరి, ఐ.ఏ.యస్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., నేతృత్వంలో స్థానిక కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ విభాగంలో సార్వత్రిక ఎన్నికల అభ్యర్థులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి హ్యాండ్ బుక్, ఐ.డి కార్డులు, ఎలక్షన్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని తన ఫోన్ నెంబరును అభ్యర్థులకు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ మే నెల 2 వ తేదీ హెూమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని, 5 వ తేదీ వరకు మొత్తం 160 మంది ఓటర్లను వారి గృహాల్లోనే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అభ్యర్థుల సమక్షంలోనే ఈవీఎం మెషీన్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా చేపడుతామని ఆర్.ఓ తెలిపారు. పోస్టల్ వోటింగ్ ప్రక్రియను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగదు మద్యం అక్రమ రవాణా పై నిఘా పెంచాలి-

## కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టుల్లో సీజ్ చేసిన నగదును డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి అవసరమైన బస్సులను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఎస్. ఎస్. టి టీములకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సంబంధించి సి విజిల్ యాప్ లో వచ్చిన అన్ని ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు చందర్ ,కె. నాగమల్లేశ్వర్ రెడ్డి, శ్రీధర్, విద్యాసాగర్, రామారావు, టి. బాపిరెడ్డి,కన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

## -54 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం- ఖలీల్ అహ్మద్ .



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీ, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్ అహ్మద్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీని బలపరచి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డి, నగర నియోజకవర్గ అభ్యర్థి అయిన ఖలీల్ అహ్మద్ లకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరినీ అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సఫియా బేగం, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కోవూరు నియోజకవర్గం

## సూపర్ సిక్స్ పథకాలతోనే పేదలకు సంక్షేమం



బుచ్చిరెడ్డిపాలెం మేనేజర్ న్యూస్ :-బుచ్చిరెడ్డి పాలెం మండలం నాగమాంబపురం గ్రామ, మిక్సెడ్ కాలనీ లో ఎన్నికల ప్రచారం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డీ ని తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ అభ్యర్థి అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డీ గ సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించమని ఇంటింటికి తిరిగి అభ్యర్ధించడం జరిగింది. పై కార్యక్రమంలో శివరామకృష్ణారెడ్డి, కత్తి మహేష్, రాఘవరెడ్డి నాగమాంబపురం టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యాకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరిక



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పోలినాయుడు చెరువు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఫయాజ్, షాహుల్ వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ సూర శ్రీనివాసులు రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు బత్తల హరికృష్ణ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తమ గెలుపు కోసం కృషి చేయాలని ఆమె కోరారు. త్వరలోనే పోలినాయుడు చెరువు గ్రామం నుంచి టిడిపిలోకి భారీ చేరికలు ఉంటాయని ఫయాజ్ వెల్లడించారు.

## ఈతకు వెళ్లి అన్నదమ్ములు గల్లంతు



అనంతసాగరం (మేజర్ న్యూస్) పెన్నా నదిలో ఈతకని వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతు అయిన సంఘటన అనంతసాగరం మండలంలో చోటుచేసుకుంది. అనంతసాగరం మండలం పాతాళపల్లి గ్రామానికి చెందిన మిట్ట మల్ల వంశి (28), పెంచల నరసింహులు ఉప్పలపాడు సమీపానగల బ్రిడ్జి కింద పెన్నా నదిలో ఈత కొట్టేందుకు వెళ్లారు. నీట మునుగుతున్న తమ్ముడుని రక్షించడానికి నదిలో దిగిన అన్న కూడా మృత్యువాత పడ్డా డు. విషయం తెలుసుకున్న సోమశిల ఎస్సై వి సుబ్బారావు స్థానికులు కొందరు ఈతగాళ్లతో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అన్న మృతదేహం లభ్యం కాగా, తమ్ముడి మృతదేహం కోసం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ రేషన్ బియ్యం అందించే వాహన డ్రైవర్ ఒకరు కాగా మరొకరు క్లీనర్ గా ఉన్నారు. సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగా

# అభివృద్ధి -సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం





బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధితోపాటు పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కోవూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయనబుచ్చి నగర పంచాయతీ పరిధిలోని జొన్నవాడ సెంటర్ నుండి ఖాజా నగర్, బస్టాండ్ మీదగా రోడ్ షో నిర్వహించారు. ప్రజలు బ్రహ్మ రథం పడుతూ, పూల వర్షం కురిపించారు.కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వృద్ధులతో కొంతసేపు గడిపారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుభిక్షంగా ఉంటారన్నారు. ప్రతి కుటుంబంలోనే మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు అందిస్తామన్నారు. నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాల కాలంలో ఇస్తామన్నారు. చదువుకున్న యువతకు ఎక్కువ వేతనాలు వచ్చేలా ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. రైతులకు రుణమాఫీ రెండు లక్షలు ఇస్తామన్నారు. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా ఆధారంగా కనీసం మద్దతు ధర ధాన్యానికి ఇస్తామన్నారు. రైతులకు కనీస మద్దతు ధరపై చట్టపరమైన హెూదా కల్పించి న్యాయం చేస్తామన్నారు. తమ అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణనను చేపడతామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో పాటు కార్మికులకు కనీస వేతనం 400 రూపాయల చేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందిస్తామన్నారు. ఇల్లు లేని అర్హత కలిగిన నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య ఇస్తామన్నారు. వితంతువులకు 4000 వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు.. 10 సంవత్సరాల పాటు ఆంధ్ర రాష్ట్రానికి కాంగ్రెస్ అధికారులకు వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదా ఇస్తుందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి కోవూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే సీటు కొనుక్కునే సత్తా ఉన్నదని తాను సామాన్యుడిని అని పేర్కొన్నారు. సామాన్యుడిగా ప్రజల ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూట్ కేసులకు సీట్లు ఇస్తున్నాడని దుయ్యబట్టారు. కోవూరు నియోజకవర్గ ప్రస్తుత శాసనసభ్యులు వైసీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నియోజకవర్గంలో హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఒక్కటంటే ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మట్టి గ్రావెల్ మాఫియా పెరిగిపోయిందన్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలబెడతానన్నారు. నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల రాజు గతంలో జిల్లా కలెక్టర్ గా పని చేశారన్నారు. అక్షర దీపం పథకాన్ని తీసుకొని వచ్చి ఎన్నో ఇళ్లల్లో రాత్రి బడి పెట్టి విద్యను నేర్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఎంపీ అభ్యర్థిగా కొప్పుల రాజును ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను కాంగ్రెస్ గుర్తు హస్త పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చి మండల అధ్యక్షులు కిషోర్ సిపిఎం నాయకులు చర్ల కోసం మల్లికార్జున, జానీ బాయ్, శ్రీనివాసులు, నూర్జహాన్, హజరత్ య్య తదితరులు ఉన్నారు.

## దర్గాను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే, అభ్యర్థుల కుటుంబ సభ్యులు

## వైసిపి అభ్యర్థులను గెలిపించండి



అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాను మంగళవారం ఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, మాతృమూర్తి మేకపాటి మణి మంజరి, నెల్లూరు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి వేణుంభాక విజయసాయిరెడ్డి, సతీమణి సునంద రెడ్డి, కుమార్తె నేహా రెడ్డి, లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు దర్గా ముఖ ద్వారం వద్ద ఘన స్వాగతం పలికారు. దర్గా లోపల ఉన్న కాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలను పూల దుప్పట్లను అందజేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఅనంతరం దర్గాలో జునేద్ పాషా, ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మలవారి గలేఫ్ వస్త్రాలను బహుకరించారు ఈ సందర్భంగా ఏఎస్ పేటకు వచ్చిన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల కుటుంబ సభ్యులను మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష, లు వారినిశాలువాలతో ఘనంగా సత్కరించారు. దర్శనం అనంతరం మేకపాటి విక్రం రెడ్డి వేణుంబాకవిజయ్ సాయి రెడ్డిల గెలుపుకు కోసం మండలంలోని గుంపర్లపాడు మదరాబాదు శ్రీకొలను గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మఎంపీపీ బోయిళ్ళ పద్మజా రెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష మండల నాయకులు కాటూరు జనార్ధన్ రెడ్డి, ఎన్. శ్రీనివాసులు నాయుడు, ఐతా వెంకటేశ్వర్లు, జమ్మవరం సర్పంచ్ దొరసానమ్మ రసూల్,షౌకత్ అలీ, ఉపసర్పంచ్ షేక్.షేరాజ్ అలీ,మండలంలోని అన్ని గ్రామాల నాయకులు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పొందండి వృద్ధులకు ఒకేసారి నాలుగు వేలు పింఛన్ మూడు సిలిండర్లు ఉచితం టిడిపి బిజెపి జనసేన నేతలు ఇంటింట ప్రచారం

సంగం మేజర్ న్యూస్ కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ రాష్ట్రంలో సీఎంగా చంద్రబాబు నాయుడు వస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలు అందుకోగలరని టిడిపి జిల్లా నేత కో టు కరుణాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మిలు ఇంటింట ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంగళవారం సంఘంలోని కొత్తూరు సినిమా హాల్ సెంటర్ చౌడమ్మ దేవాలయం సెంటర్ సాయి నగర్లలో టిడిపి బిజెపి జనసేన నేతలు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు అదేవిధంగా చంద్రబాబును గెలిపిస్తేనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం లభిస్తుందని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందగలరని వృద్ధులకు జూలై నుంచి 4,000 పింఛను అందిస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని వారు ప్రజలకు వివరించారు

**CHANGE OF NAME**

I, VENKATA RMAIAH KANDAGADDALA (Old Name) resident of D.No. 6-1-509, Kamsali Street, Stonehouse Peta, Nellore-524002, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **KANDAGADDALLA VENKATA RAMANAIAH** (New Name)

**PASSPORT LOST**

I, **SYED SHAHIDDEEN S/o SYED KHADAR BASHA,** presently residing at D.No. 26-6-101, Chaitanyapuri Colony, Near Muncipal Corporation Park, Vedayapalem, Nellore-524004, SPSR Nellore Dt. A.P, India affirm that my Original Passport bearing No. **L1306015** issued at Hyderabad was lost by me while shifting my house on dt.**15-04-2024.** Finder Please inform at the above address.

**CHANGE OF NAME**

I, MULA SUDHARANI (Old Name) resident of Lingamnenipalli, Udayagiri-524226, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **KONDA SUDHARANI** (New Name) W/o MULA RAGHURAMULU.

# ఆత్మకూరులో ఆనంకైవల్యారెడ్డి ముమ్మర ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం యువనాయకుడు వీరపురెడ్డి సుదర్శనరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, టిడిపి నాయకులతో కైవల్యారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుత పట్టణంలోని 6వవార్డుపరిధిలోని శ్రీ నాగార్పమ్మ, పోలేరమ్మ గుడుల్లో కైవల్యారెడ్డి తెలుగుదేశం యువనాయకుడు వీరపురెడ్డి సుదర్శనరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సోమవారం 13వవార్డుపరిదిలో ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి,మాజీ కౌన్సిలర్లు దోర్నాదుల సురేష్‌బాబు, గౌరిపర్తి నాగభూషణమ్మ, బిజెపి నాయకుడు కరటంపాటి సుధాకర్, తెలుగుమహిళా నాయకులు వడ్లమూడి వజ్రమ్మ, సునీత, కోటేశ్వరమ్మ, టిడిపి నాయకులు తోటసుబ్బారావు, భీమవరపు మోహన్,కొప్పోలు చిన్నపురెడ్డి,కొండ్రెడ్డి రమణారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ తరపున ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఏఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష, బిట్ -2ఎంపీటీసీ భర్త షేక్ అఫ్జల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, మాజీ సర్పంచ్ షేక్ ఖాజమియా, మాజీ ఏఎంసి డైరెక్టర్ వాకిచర్ల బాబు, పొనుగోడు సర్పంచ్ గంగవరపు పద్మయ్య, సి.బి.వరం సర్పంచ్ మాదాల లక్ష్మీ నరసయ్య, పులిమి సుధాకర్ రెడ్డి , జనసేన మండల అధ్యక్షుడు అక్బర్ భాష, నీలం గోవిందయ్య, గుంపర్లపాడు మాజీ సర్పంచ్ ప్రసాద్ ఎన్ ప్రసాద్ దలువాయి వెంకటేశ్వర్లు మాజీ మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరత్తయ్య సయ్యద్ మహబూబ్ బాషా, 1వ వార్డు సభ్యులు షేక్ మస్తాన్, కైపు వెంకటరమణారెడ్డి, షేక్ యస్ దాని భాష, సిద్ధవటం వెంకటస్వామి, నజీర్ అహ్మద్, సయ్యద్ షఫీ, అస్మత్, షేక్ కలాం, వసీం, మెహరాజ్, తెలుగుదేశం, జనసేనా , భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాప్రయోజనకరంగా తెలుగుదేశం మ్యానిఫెస్టో

## -టిడిపి అధ్యక్షుడు "తుమ్మల"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు విడుదల చేసిన టిడిపి మ్యానిపెస్టో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అత్యంత ప్రయోజనం కల్గించనుందని, అందరికి ఆశలు, ఆకాంక్షలకనుగుణంగా తమ పార్టీ మ్యానిఫెస్టో ఉందని ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించేలా, అన్ని ప్రాంతాల అభివృద్ధిచెందేలా పాలన సాగించారని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేయనున్న మేలు, ప్రయోజనం గురించి వివరిస్తూ మ్యానిఫెస్టో రూపొందించి విడుదల చేశారని తుమ్మల పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని, నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మ్యానిఫెస్టో ప్రయోజనాలతోపాటు ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందగలదని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

## ."ఆనం"సమక్షంలో పలువురు తెలుగుదేశంలో చేరిక



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం అనంతసాగరం మండలానికి చెందిన పలువురు చేజర్ల మండలంలోని ఆనం గార్డెన్స్‌లో తెలుగుదేశంలో చేరారు. అనంతసాగరం మండలం శంకరనగరం బిసికాలనీకి చెందిన ఉపసర్పంచ్ వి.వసుందరమ్మ, బిసి నాయకులు ఐ.మాల్యాద్రి, వి.శ్రీనయ్య, వి.వెంకటరమణమ్మ, టి.లక్ష్మమ్మ, వి.జయలక్ష్మి, వి.వెంకటరమణమ్మ, మరో 25కుటుంబాలవారు, గ్రామానికిచెందిన శాఖమూరు వెంకటేశ్వర్లునాయుడు ఆధ్వర్యంలో శాఖమూరు రమణయ్యనాయుడు, పుల్లయ్య, సుబ్బానాయుడు, రమేష్‌నాయుడు, మరో 10కుటుంబాలవారు, పాలా శ్రీనివాసులురెడ్డి, చిలకా చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌సికాలనీకి చెందిన మారెళ్ళ పెంచలయ్య, రామయ్య, దేవయ్య, మరో 10కుటుంబాలవారు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరారు. వారందరికీ తెలుగుదేశం కండువాలు వేసిని ఆనం రామనారాయణరెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ తెలుగుదేశం అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని, తెలుగుదేశం మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని రామనారాయణరెడ్డి వారికి సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపికి చెందిన మెట్టుకూరు కృష్ణారెడ్డి, కార్తీక్‌చౌదరి, బందుల నరశింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి జగనన్న ఇచ్చిన ఆస్తి చదువే

**బహుజన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి**

**అంబేడ్కర్ కల జగనన్న నిజం చేశారు**

**జగనన్న అబద్ధపు హామీలు ఇవ్వలేదు**



**మర్రిపాడు మేజర్ న్యూస్:**రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందించారని, అయితే జగనన్న ప్రతి కుటుంబానికి ఇచ్చిన అస్తి చదువేనని, ఆ చదువులో ప్రతి కుటుంబం భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి వెళ్లి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో బహుజనుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలో చిన్నారులు చదువుకునేందుకు వారి తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడిని అందించారని, అంతేకాక ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేశారని, దీంతో మన రాష్ట్రంలో చదువుకునే వారి శాతం పెరిగిందని అన్నారు. గతంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో చేయబోయే మంచిని చెబుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రజలందరిని కోరాలనిని ఆయన సూచించారు.

## వైఎస్సార్సీపీ లోకి భారీగా చేరికలు

## సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు మేజర్ న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గంలో పలు పార్టీల నుంచి వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు శావన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని వలు మండలాల నుంచి తెలుగుదేశం, బీఎస్పీ, ఇతర పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్సీపీలోకి చేరడంతో ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, బీఎస్పీ సభ్యులు నందా ఓబులేసు తమ మద్దతుదారులతో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు మండల జెసీయస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో కేరటంపాడుకు చెందిన టీడీపీ నాయకులు నీ ఫరిద్, వీ అల్తాఫ్, పీ జీలు, షేక్ చాంద్ బాష, పీ సాబ్జాను, పత్తిపాటి చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, జ్యోతి వెంగయ్య, మాధవరావు, పెంచలయ్యలతో పాటు 25 మంది కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## వైసిపినేతల ముమ్మర ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1,2,17వవార్డులపరిధిలో ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి , మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు వార్డులపరిధిలోని గ్రామాల్లో ఇంటింటికెళ్ళి వైసిపి కరపత్రాలను అందజేశారు. వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, వైసిపి నాయకులు యానాదిరెడ్డి, భాస్కరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, కొండా వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, అంద్రా రాజశేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, తోడేటి మణి, అబ్దుల్లా, నజీర్, జమీర్, కలామ్, మస్తాన్, ఖాజావలి, ఫరీఫ్, మీరామొహిద్దీన్, ఆదల కొండయ్య, అనిల్,వంశీ, కేతా రవికుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, జమీర్, వెంకటేశ్వర్లు, పూసల వెంకటరమణయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి సమక్షంలో పలువురు వైసిపిలో చేరిక



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు శాసనసభ్యులు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో ఆత్మకూరుకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టిడిపి, బిఎస్‌పిని వీడి వైసిపిలో చేరారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని విక్రమ్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం ఈచేరికల కార్యక్రమం జరిగింది. ఆత్మకూరుకు చెందిన అంబేద్కర్‌ఇండియామిషన్ నాయకుడు, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడుగా కొనసాగిని న్యాయవాది నందా ఓబులేశు తన అనుచరులు పలువురితోపాటు వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్మకూరు మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఫరీద్, వి.అల్తాఫ్, షేక్ చాంద్‌బాషా, పి.సాబ్జాన్, పత్తిపాటి చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, జ్యోతి వెంగయ్య, మాధవరావు, పెంచలయ్య మరో 25మంది కార్యకర్తలు వైసిపిలో చేరారు. వారందరికీ వైసిపి కండువాలు వేసిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. . ఈకార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిన శంకరనగరం వైసిపి నాయకులు



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం ఇసుకపల్లి పంచాయతీ గ్రామమైన శంకర నగరం వైసీపీ నాయకులు మంగళవారం టిడిపిలోకి చేరారు. చేజర్ల మండలంలోని ఆనం గార్డెన్ లో ఉప సర్పంచ్ వసుంధరమ్మ ఆధ్వర్యంలో బీసీ కాలనీకి చెందిన 25 కుటుంబాల వారు, ఎస్సీ కాలనీకి చెందిన మరో 10 కుటుంబాల నాయకులను ఆనం పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మెట్టుకూరు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బందుల నరసింహులు, బూత్ ఇన్చార్జ్ కార్తీక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## పోటీలోని అభ్యర్థులు ఖర్చులవివరాలు పక్కాగా నిర్వహించాలి -ఆర్వో ఎం.ఆర్.ఆర్ ప్రేమకుమార్



**ఉదయగిరిమేజర్ న్యూస్.** త్వరలో జరగనున్న ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలోవున్న వివిధ పార్టీల అభ్యర్థులు రోజువారి ఖర్చుల వివరాలను పక్కాగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నిక ల రిటర్నింగ్ అధికారి ఎం. రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొనారు. ఆయన మంగళవారం స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో పోటీలో వున్న అభ్యర్థుల ప్రతినిదులతో నిర్వహించిన సమా వేశంలో మాట్లాడుతూ అభ్యర్థులు రోజువారీ ఖర్చుల వివరాలను వక్కా నమోదు చేస్తుం డాలన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ఖర్చుపెట్టాలన్నారు. ఖర్చుల వివరాలపై వ్యయ పరిశీలకులు తనిఖీలు చేపడతారన్నారు. ఖర్చుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. రూ. 10వేలు లోపు ఖర్చుకు సంబందించి నగదు చెల్లించవచ్చన్నారు. రూ. 10వేలు పైబడితే అకౌంట్ చెక్ ద్వారాచెల్లించాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరుసహకరించాలన్నారు. ద

## ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి రాజన్నను గెలిపించండి



**వింజమూరు మేజర్ న్యూస్** ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రాజన్నను గెలిపించాలని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సతీమణి శ్రీదేవమ్మా ఓటర్లను అభ్యర్థించారు సోమవారం షేక్ తాడిచెట్ల కాలేశా మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి సూరం వినోద్ రెడ్డి గణపం సుజాతమ్మ ల ఆధ్వర్యంలో స్థానిక జై భీమ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు ఉదయగిరి ఎమ్మెల్యే గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆ పథకాలన్నీ సజావుగా సాగాలంటే తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలన్నారు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపన పడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మేం నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సర్పంచి ఎన్ సుజన గణపం రమేష్ రెడ్డినీచు బాలయ్య లేగల వెంకటేశ్వర్లు మోర పెద్దన్న శాంతమ్మ నాగమణి కాలనీవాసులు అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారు

## పేదల పక్షపాతి జగన్-గానపంట ఓబుల్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని దాసరపల్లికొండాయపాలెం పంచాయతీలో గంగిరెడ్డిపల్లి లోవైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గానపెంట శ్రీనివాసులు రెడ్డి వెంకటమ్మ దాసరి ఉపసర్పంచ్ గౌస్ మొహిదీన్ మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ కుమార్ ఎంపీటీసీ సుభాన్ చిన్నబాల శివమణి మహేష్ మూలే వినయ్ కుమార్ రెడ్డి తిరుపతిరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా తెలుగుదేశం లో చేరిన మాజీ సొసైటీ చైర్మన్ రాజారావు

## సుమారు 1000 మంది టీడీపీలో చేరిక




**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు సుమారు 1000 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు ముందుగా తన కార్యాలయం నుండి బాణాసంచా పేలుళ్లు కోలాట బృందం చే కోలాట ప్రదర్శన తప్పెట్లు తాళాలతో ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో సమావేశమయ్యారుతెలుగుదేశం మండల కన్వీనర్ వంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నెల్లూరు తెలుగుదేశం ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనతో పాటు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఉన్నారు ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్ల శ్రీనివాసులు యాదవ్ గూడా నర్సారెడ్డి కోడూరు నాగిరెడ్డిలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ను గజమాలతో సత్కరించారు

అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మేకపాటి శాంతి కుమారి కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ సోమవారం సోమవారం తెలుగుదేశం లోకి వచ్చిన వైసీపీ కార్యకర్తలు అందరితో కలిసిపోయి సమిష్టిగా మనది అనే భావనతో కృషిచేసి తెలుగుదేశం విజయానికి బాటలు వేయాలన్నారు అలాగే జూపల్లి రాజారావు తన అనుచర వర్గం తో పార్టీలో చేరడం తెలుగుదేశం పార్టీకే శు భపరిణామని వారన్నారు వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టి కాలనీ సుజాతనగర్ బీసీ కాలనీ జై భీమ్ నగర్ వాసులో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు వారందరినీ వేమిరెడ్డి కాకర్ల మేకపాటి కంభంలు తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు

## నేడు ఉదయగిరిలో భారీ బైక్ ర్యాలీ.



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి మండల వైఎస్సార్సీపీ యువత ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5గంటలకు భారీ బైక్ ర్యాలీ జరుగుతుందని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గానుగపెంట. ఓబుల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేకపాటి రాజగోపాల్రెడ్డి, వేణుంబాక వియసాయిరెడ్డి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే బైక్ ర్యాలీలో ముఖ్య అతిధిగా మేకపాటి. రాజ గోపాల్ రెడ్డి తనయుడు, వైఎస్సార్ సీపీ యువనాయకులు మేకపాటి. అభినవరెడ్డిపాల్గొంటారన్నారు. ఈర్యాలీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల వద్ద నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు ట్యాంక్ బండ్ మీదుగా వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుంటుందన్నారు. అక్కడ సమావేశం అనంతరం డిన్నర్ కార్యక్రమం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొని న్నారు. విజయవంతం చేయాలన్నారు.

## నేడు శ్రీశ్రీనివాసులకళ్యాణ మహొత్సవం

**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలోని గండిపాళెం జలాశయం వద్ద వెలసిన శ్రీసిద్దేశ్వర, పరమేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం లోక కళ్యాణార్థం శ్రీదేవి భూదేవి,సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహొత్సవ కార్యక్రమం జరుగుతుందని గ్రా భక్తబృందంమరియు ప్రాజెక్టు సిబ్బంది మంగళ వారం ప్రకటనలో తెలిపారు. కళ్యాణమహొత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## యాదవులపై దాడి చేస్తే సహించేది లేదు



**వింజమూరు మేజర్ న్యూస్** బీసీవైపి కార్యకర్తలపై వైకాపాశ్రేణులు దాడి చేయడం దారుణమని యాదవులపై ఎలాంటి దాడులు నిర్వహిస్తే సహించేది లేదని ఉదయగిరి నియోజకవర్గ యాదవ చైతన్య వేదిక కమిటీ తీవ్రంగా ఖండించింది . ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ దేగ మధు యాదవ్ ఆనంగి కృష్ణయ్య యాదవ్ తెలదాల శ్రీనివాసులు యాదవ్ ముంతా శ్రీనివాసులు యాదవ్ తల్లా శ్రీనివాసులు యాదవ్ మారెళ్ళ వెంకటేశ్వర్లు యాదవ్ వెంకటేశ్వర్లు యాదవ్ మట్టి మాల్యాద్రి యాదవ్ తదితరులు ఉన్నారు

## సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీకి ఓటు వేయాలి. మేకపాటి నిహారిక



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆయన కోడలు నిహారిక రెడ్డి పట్టణంలోని షబ్బీర్ కాలనీ,దేవాలలగడ్డ తుఫాన్ నగర్ వీధి లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి ఎంపీటీసీ పెద్ద మస్తానీ ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సే కో అప్ షన్ సుభాని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డిఅశోక్ కుమార్ నాయకులు ఉప్పుటూరు శ్రీనివాసులు ఉప్పుటూరి రమణ జెబి ఎస్ దాని ఎంఎ సలీం టింకర్ బాబు గడియాల్చి యస్ దాని పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే-కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలి





## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి

**జలదంకి (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అన్నీ విధాలుగా అభివృద్ధి చెందాలంటే పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ నిగెలిపించుకోవాలని కాంగ్రెస్ ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జలదంకి టౌన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో అనిల్ కుమార్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి, పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హొదా వస్తోందన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందన్నారు. దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హొదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హొదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు. ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రస్తుతం రాష్ట్రము లో జరిగే అవినీతి, అక్రమాలకు ఇక తావు ఉండదన్నారు. ఇసుక, మట్టి మాఫియా లకు అడ్డుకట్ట వేస్తామన్నారు. కరోనా విపత్తు సమయం లో కరోనా బాధితులను తమ వంతు సాయంగా వందలాది మందిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి, శివా గౌడ్, జగదీష్, ప్రభాస్, వెంకటరమణ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## టిడిపిగెలుపే లక్ష్యంగా ప్రచారంలో

## దూసుకుపోతున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్షం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసంఅందరినీ కలుపుకొని పోతూ ప్రతి వార్డులో ప్రతిరోజు ప్రచార కార్యక్రమాలను జోరుగాకావలి మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులైన అలేఖ్య, శ్రీకాంత్ తన కార్యకర్తలతో కలుపుకొని ఇంటింటికి ప్రచారం చేస్తూ, రాక్షస పాలనను అంతమొందించేందుకు మరియు సాగనంపేందుకు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ, అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రతి గృహినికి వివరిస్తూ కరపత్రాలు అందిస్తూ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. అదేవిధంగా మంగళవారం కూడా కావలి ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని రాబోయేది తెలుగుదేశంపార్టీ అని ప్రతిఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధికమైన మైన మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని వారు ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి అభివృద్ధి కావ్య కృష్ణారెడ్డి కుమార్తె మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూ రెత్తించిన వైయస్సార్సీపి

## ప్రచార కార్యక్రమం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కావలి పట్టణంలోని మున్సిపల్ వార్డుల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రచార సరళి సాగుతోంది, ప్రచారంలో అడుగడుగునా ప్రతి వార్డులో అపూర్వ స్వాగతం పలికారు. గడపగడపలో ప్రజలు తమ ఇంటి ముందుకు వచ్చిన తమ అభిమాన నాయకుడిని చూస్తూ సంతోషంతో కేరింతలతో చేతులు ఊపుతూ, తమ ఓటు మీకేనని చెబుతూ ఎంతో ఉత్సాహంతో సాధారంగా వారి ఇంటి ముందుకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆదరాభిమానాలు చూపిస్తున్నారు, ప్రతి వార్డు నాయకులు వార్డు ఇన్చార్జిలు ఎంతో జాగ్రత్తతో శ్రద్ధతో వైఎస్ఆర్సిపి పార్టీని ఎమ్మెల్యే రామకుమార్ రెడ్డిని ఎంపీ విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిని గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేయటం ప్రతి ఒక్కరికి కళ్ళలో ముందు ఆనందం కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్షాలు వారిపై చేస్తున్న ఆరోపణలను నిందలను తిప్పి కొట్టారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా ఖండించారు, నీ చీకటి బ్రతుకు కావలి నియోజకవర్గమే కాదు జిల్లా అంతా తెలుసునని, ఉదయగిరి, కలిగిరిలో జలదంకిలో నువ్వు చేసిన తప్పులు ప్రజలు మరిచిపోరు సూళ్లూరుపేటలో అమ్మవారి దేవాలయ స్థలాలు కూడా నువ్వు కబ్జా చేయడానికి ప్రయత్నించిన మాట వాస్తవం కాదా , అని ప్రశ్నిస్తూ కావ్య జీవితాన్ని తన చీకటి రాజ్యాన్ని బట్టబయలు చేశారు, ఈ కార్యక్రమానికి పట్టణప్రజలు వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు





## -కావలిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**కావలి(మేజర్ న్యూస్** )వైస్సార్సీపీ, తెలుగుదేశం పార్టీ లు ఇచ్చే మోసపూరిత వాగ్దానాలను ప్రజలు ఎవ్వరు నమ్మొద్దు అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం కావలి లోని ఒంగోలు బస్టాండు నుండి అంబేద్కర్,బొమ్మ ఆర్టీసీ బస్టాండ్ వరకు నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల రాజు మాట్లాడుతూ ప్రజలందరూ హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి పునాదులు వేసిందని, స్వాతంత్రం తెచ్చి అన్ని వర్గాల ప్రజలను కన్నతల్లిలా అక్కున చేర్చుకుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కొప్పుల రాజు అభ్యర్థించారు. కావలి పట్టణాన్ని కనక పట్టణంగా మారుస్తామని పొదలకూరి కళ్యాణ్ తెలిపారు. బలహీన వర్గాల చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ సీట్ ఇచ్చిందని పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని కళ్యాణ్ అన్నారు. పదేళ్ల పరిపాలన లో బిజెపి కూటమి ప్రజలను నట్టేట ముంచిందన్నారు.టిడిపి కూటమి,వైసిపి చేసే మోసపూరిత వాగ్దానాలను ప్రజలుఎవ్వరు నమ్మొద్దని కళ్యాణ్ తెలియజేసారు.మైనారిటీ,దళితులు, ఆదివాసీలు,పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని తెలియజేసారు.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రతి యువతకు నెలకి 8500 చొప్పున సంవత్సరం పాటు అప్రెంటిషిప్ విధానాన్ని స్కిల్ కోర్సులను నేర్పించి ప్రోత్సహిస్తుందని తెలియజేసారు . ప్రతి పేద మహిళకు నెలకు 8333/-మహాలక్ష్మి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు.వృద్ధులకు 4000 రూపాయలు,వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్,ఉపాధి హామీ కరువు కూలి 400 రూపాయలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య,సీనియర్ నాయకులు సురేష్, మీడియా ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు కే సంజయ్ కుమార్, సుధీర్, బుఖ్య శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వంటేరు విస్తృత పర్యటనలో ఆనందంతో ఉప్పొంగిన మత్స్యకారులు.

## సూపర్ సిక్స్ పథకాలను వివరించిన వంటేరు.



**కావలి మేజర్ న్యూస్:**మంగళవారం నాడు కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి కావలి రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించి నెల్లూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు.కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డికి కావలి రూరల్ మండలం లో ఇప్పటికి మంచి పట్టు ఉంది ఎందుకంటే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఆయనకు ప్రస్తుతం నీరాజనాలు పలుకుతున్నారు మత్స్యకారులు. సముద్ర ప్రాంతాలలో మత్స్యకార కుటుంబాల వద్దకు వెళ్లి వారిని పేరుపేరునా పిలవగలిగిన సత్తా ఆయనకి ఇప్పటికీ ఉందంటే ఆయన ప్రజల, మత్స్యకారులపై ఉన్న ప్రేమ అనురాగాలే దీనికి కారణం.మొదటగా కొత్త సత్రం లో మాజీ సర్పంచ్ యల్లంగారి యానాదయ్య తాతయ్య ,శీనయ్య, శ్రీను, కాటంగారి రవీంద్ర, చిట్టిబాబు, ఏడుకొండలు,గ్రామ కాపులతో సమావేశమై నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఔన్నత్యమును ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మంచి వ్యక్తిత్వంను, సేవా కార్యక్రమాలు వివరించారు. మీరు ఇంతకాలం నామీద చూపుతున్న అభిమానం వారి ఇరువురు పైన చూపి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ప్రార్థించారు.అనంతరం కొత్త సత్రం ,రెడ్డిపాలెం కు వెళ్లి నాయకులు కృష్ణారెడ్డి రాజు చెంచురామిరెడ్డి, పుల్ల రమణారెడ్డి, తోటయ్య తదితరులతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు .అనంతరం వంటేరు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే పింఛన్ 4 వేలకు పెంచి అరియర్స్ తో కలిపి జులైలో ఒకేసారి మొత్తం 7000 వేలు అందిస్తామని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 ఆర్థిక సహాయం అందిస్తామనిమహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తామని,ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తామని,బడికి పంపే ప్రతి బిడ్డకు ఏడాదికి 15 వేల రూపాయలు తల్లి ఖాతాకు జమ చేస్తామని,డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు నెలకు 3000 భృతి చెల్లిస్తామని,వ్యవసాయ దారులకు ఏడాదికి 20వేల ఆర్థిక సాయం చేస్తామని,రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామనిరాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని, అంతా ఒకటై చంద్రబాబును సీఎంను చేసుకుందామంటూ సేవ ,ధార్మిక సేవలు అందించే మంచి వ్యక్తులు అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీ మెనిఫెస్టో కూటమి పార్టీకే నచ్చలేదు

## ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు మేజర్ న్యూస్:**గతంలో 600 హామిలిచ్చి ప్రజలను మోసం చేసిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మెనిఫెస్టోను ప్రజలు ఎవరూ మరిచిపోలేదు. మళ్లీ ఇప్పుడు నరికొత్త మెనిఫెస్టో అంటూ ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈ మెనిఫెస్టోను కూటమిలో బిజెపి పార్టీ నాయకులకే నచ్చలేదని, ఇది ఆ పార్టీ మెనిఫెస్టో తీరు అని, జగనన్న సంక్షేమ మెనిఫెస్టోపై ప్రజలందరికి నమ్మకం ఉందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. .వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కరోనా సమయంలో కూడా విస్తృతంగా సేవలందించడం జరిగిందని, టీడీపీ నాయకులు అసలు కనిపించలేదన్నారు. నాలుగు సంవత్సరాల పాటు పుష్కలంగా వర్షాలు పడి సుభిక్షంగా ఉన్న మన నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకుడు లోకేష్ అడుగు పెట్టడంతో వర్షాలు పడక తీవ్ర దుర్భిక్ష్యంలోకి వెళ్లిపోయామన్నారు. గతంలో జరిగిన ఐఏబి సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగానికి సాగునీటిని అందనివ్వకుండా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రయత్నం చేశారని, ఆ సమావేశం అనంతరం సీయం జగనన్ను కలిసి విన్నవించడంతో ఆరు టీయంసీల నీటిని విడుదల చేశారని, దీంతో రైతులు సుభిక్షంగా వంటలు వండించుకున్నారని పేర్కొన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను పనులు పూర్తి చేస్తామని జగనన్న మాట ఇచ్చారని, మాట చెబితే తప్పక పూర్తి చేస్తారని అన్నారు. మెనిఫెస్టోలో జగన్ పెడితే తప్పక పూర్తి చేస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ ప్రకటించిన మెనిఫెస్టో పొత్తు పార్టీకే నమ్మకం లేదని, తమ ఫోటో కూడా వేయవద్దంటూ పక్కకు వెళ్లిపోయారని, అలాంటి మెనిఫెస్టో ప్రకటించడం జరిగిందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీలో ప్రపంచ స్థాయి అగ్నిమాపక వ్యవస్థ.



**ముత్తుకూరు, ఏప్రిల్ 30( మేజర్ న్యూస్)** భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో( ఐపిపి) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాల ముగింపు వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించింది. ఈనెల 14వ తేదీ నుండి 29వ తేదీ వరకు నేషనల్ ఫైర్ సర్వీస్ పక్షోత్సవాలు నిర్వహించింది. ఉద్యోగులు, సహచరులకు వివిధ ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు, పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వేడుక సందర్భంగా ఎస్ ఈ ఐ ఎల్ అగ్నిమాపక దళం వివిధ అగ్నిమాపక మాక్-డ్రిల్స్‌తో దాని సంసిద్ధతను ప్రదర్శించింది. కంపెనీ, ఉద్యోగులతో పాటుగా సమాజానికి అగ్నిమాపక భద్రత కల్పించడంలో తన నిబద్ధతను ప్రదర్శించడం జరిగింది. ప్రాజెక్ట్ సీఈఓ రాఘవ్ త్రివేది మాట్లాడారు. తమ అగ్నిమాపక దళం అంకితభావం, సమాజానికి సేవ చెయ్యడంలో వారి నిబద్ధతను ప్రశంసించినారు. పక్షం రోజులలో నిర్వహించిన వివిధ ఫైర్ సేఫ్టీ అవగాహన పోటీలలో విజేతలను ఆయన అభినందించారు. ముఖ్య అతిథిగా కంపెనీ ఓఅండ్ ఎం హెడ్ సునీల్ గుప్తా మాట్లాడారు.ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని చెప్పారు. ఏడాది 100 కంటే ఎక్కువ వైద్య, అగ్నిమాపక అత్యవసర పరిస్థితుల్లో సమీప గ్రామాల్లోని ప్రజల అమూల్యమైన ప్రాణాలను, విలువైన ఆస్తులను రక్షించడంలో ప్రాజెక్ట్ అగ్నిమాపక దళం పాత్రను కొనియాడారు. వివిధ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.

## కృష్ణపట్నంలో వైసిపి ఎన్నికల ప్రచారం



**ముత్తుకూరు ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్)**సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించమని కాకాని పూజిత మంగళవారం కృష్ణపట్నంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల హామీల కరపత్రాలు పంచి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో నాన్నను గెలిపించాలి అంటూ కోరారు. మా నాన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో చేశారని మాట తప్పని వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కండవరం సుగుణ, సర్పంచ్ వజ్రమ్మ, వైసీపీ నాయకుడు రాగాల వెంకటేశ్వర్లు, యువ నాయకులు కోదండయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మేలు జరిగితేనే ఓట్లు వేయమని అడిగే ధైర్యం ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్-మంత్రి కాకాణి

**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్.**తన పాలనలో మేలు జరిగితేనే ..తనకు ఓట్లు వేయమని అడిగే ధైర్యం ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అభివృద్ధినిరోధకుడని విమర్శించారు. కరోనా సమయంలో పిల్లలు బడికి పోకపోయినా అమ్మఒడి వేసినందుకు.. జగన్మోహన్ రెడ్డి ఎవడబ్బ సొమ్మని వేశాడని చంద్రబాబు ప్రశ్నించాడని గుర్తు చేశారు. ఇలా పంచుకుంటూ పోతే రాష్ట్రం శ్రీలంక లాగా మారిపోతుంద,ని డబ్బులు లేక ఆకలి చావులు చావాల్సి వస్తుందని విమర్శించాడని పేర్కొన్నారు. ఎలాగైనా అధికారం లోకి రావాలని ఉద్దేశంతో ఇప్పుడు మళ్లీ ఆయన. ఇంట్లో ఎంతమంది బిడ్డలు బడికి పోతే అందరికీ 15000 రూపాయల వంతు న ఇస్తానని చెబుతున్నాడని తెలిపారు. వాలంటీర్లు ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తే ఎక్కడ ఓట్లు జగన్ మోహన్ రెడ్డికి వేస్తారనే భయంతో.. చంద్రబాబు ఎన్నికల కమిషన్ వద్దకు వెళ్లి ఇంటికి పింఛన్ల పంపిణీ ని ఆపించాడని పేర్కొన్నారు. దీంతో చంద్రబాబు పుణ్యమా అని కిలోమీటర్ల దూరం వృద్ధులను, వికలాంగులను



మోసుకెళ్లి పింఛన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు, మహిళలకు రుణమాఫీ పేరుతో మోసం చేశాడని.. అలాగే ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి పేరుతో యువతను మోసం చేశాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణపట్నంలో వైసిపి ఎన్నికల ప్రచారం



**ముత్తుకూరు ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్)**సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించమని కాకాని పూజిత మంగళవారం కృష్ణపట్నంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల హామీల కరపత్రాలు పంచి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో నాన్నను గెలిపించాలి అంటూ కోరారు. మా నాన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో చేశారని మాట తప్పని వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కండవరం సుగుణ, సర్పంచ్ వజ్రమ్మ, వైసీపీ నాయకుడు రాగాల వెంకటేశ్వర్లు, యువ నాయకులు కోదండయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న తోటపల్లి గూడూరు వైసీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల పరిధిలోని ఇసకపాలెం పంచాయతీలో మంగళవారం వైసిపి మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సర్వేపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు కోరుకుంటున్నారని అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించేందుకుప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, జగనన్న గృహాలు ఇలా అన్ని రకాలుగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కాకాని గోవర్ధన్ రెడ్డికి ఒక్క తోటపల్లి గూడూరు మండలంలోనే సుమారు 5000 మెజారిటీ తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరూ వైసీపీ వైపే మొగ్గు చూపిస్తున్నారని టిడిపిని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్,జడ్పిటిసి ఎంబేటి శేషమ్మ,ఎంపీటీసీ రాయపు శీనయ్య,ఎంబేటి సంధ్యారాణి,తానే తిరుపతయ్య, మలిశెట్టి చంద్రశేఖర్ గౌడ్, మహేష్ గౌడ్,కాయల మణి, పల్లం లత, కీర్తి,ఉమా,భవాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమిదే అధికారం.

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

ముత్తుకూరు, ఏప్రిల్ 30( మేజర్ న్యూస్) రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమిదే అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పంటపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఈ ఎన్నికల ప్రచారానికి సారధ్యం వహించినారు. పంటపాలెం తో పాటు ఈపూరు గ్రామాల్లో కూడా ప్రచారం చేశారు. ప్రజలు సోమిరెడ్డికి ఆత్మీయ అభిమానం చూపారు. స్థానిక బిసి నాయకులుతిన్నెలపూడి సిద్దు నివాసానికి మాజీ మంత్రి విచ్చేసి ఆతిథ్యం తీసుకున్నారు. స్థానిక నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు ముని రెడ్డి, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, మాజీ సర్పంచులు రంగనాథ్, శేఖర్ రెడ్డి, గ్రామాల కార్యకర్తలు హాజరయ్యారు.



ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి ఎన్నికల ప్రచారంఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. వైకాపా పాలనలో అరాచకం దోపిడీ ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారంలోకి వస్తున్నాం..... అరాచక పాలన పోతుంది.

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**ముత్తుకూరు ఏప్రిల్ 30( మేజర్ న్యూస్)** అధికారంలోకి వస్తున్నాం.. వైకాపా అరాచక పాలన పోతుందని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పంటపాలెం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో గ్రామం సెంటర్ నందు ఆయన మాట్లాడారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టో వల్ల ఉచితంగా మహిళలు బస్సులో ప్రయాణం చేయవచ్చు అన్నాడు. అదేవిధంగా రైతులకు కూడా సాయం చేస్తామన్నారు. సర్వేపల్లి ఎన్నికల్లో వైకాపాను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారు అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



ఇది కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ఉమ్మడి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వ్యయ పరిశీలన టీంలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి



## ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎక్స్‌పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అన్నారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్, కేంద్ర ఎన్నికల పరిశీలకులతో కలిసి ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని ఎన్‌ఫోర్స్‌మెంటు టీంలు నిరంతరం నిఘా పెట్టి పనిచేయాలన్నారు. వేసవి దృష్ట్యా ఆరోగ్యం కూడా చూసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. చట్టపరంగా చేసే ఖర్చులు అభ్యర్థుల ఖాతాలోకి వస్తాయని, చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న మద్యం,నగదు,వస్తు పంపిణీ సీజ్ చేసి అరి కట్టాలన్నారు. ఉచితాల పంపిణీ, యూపిఐ పేమెంట్స్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్‌పై ప్రత్యేక నిఘా పెట్టి అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. తొలుత జిల్లాలో జరగనున్న ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, నెల్లూరు రూరల్‌లో ఎక్కువగా ఓటర్లు ఉన్నారన్నారు.. 2.5 కోట్ల నగదు, 1.58 కోట్ల మద్యం, 88 లక్షల విలువైన బంగారు, వెండి ఇతర లోహములు సీజ్ చేసినట్లు చెప్పారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్ ప్రకటనలకు అనుమతులు,టీవీ ఛానెల్స్ నిరంతరం పరిశీలిస్తున్నా మని వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బ్యెలంగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ ఎస్పీ అరిఫ్ హఫీజ్, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఒ లవన్న, ఎఎస్పీ సౌజన్య, పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం..! -కొప్పుల రాజు.



**నెల్లూరు (మేజర్ న్యూస్)** ఎన్నికల సమసిపిస్తున్న వేళ వైసీపీ టిడిపి కూటమి నేతలు విస్తృతంగా ప్రజలకు దొంగ హామీలు ఇస్తూ వారికి భ్రమ కలిగిస్తున్నారు అని కొప్పుల రాజు తెలియజేశారు. నగరంలోని ఇందిరా భవన్ లో మంగళవారం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా మైనారిటీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 మరియు 2019 ఎన్నికల్లో బిజెపి టిడిపి వైసిపి పార్టీలు ప్రత్యేక హెూదా ఇస్తామని వారి మేనిఫెస్టోలో పెట్టారని కానీ నేడు ఆ ఊసే లేకుండా మరలా ప్రజల్లో తిరుగుతున్నారని అన్నారు.ఇండియా కూటమి బలపరిచిన నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ ను నెల్లూరు రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఫయాజ్ ను మరియు జిల్లాలోని మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు తమ ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, మోహన్ శ్రీరాములు మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్ సుధీర్ ఏఐసిసి సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టండి

## - రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే నెల 2 వ తేదీ నుంచి చేపడుతున్న హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని నెల్లూరు సిటీ నియోజకవర్గ - 117 ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 160 మంది ఓటర్లు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోనున్నారని తెలిపారు. 5 మంది ఎన్నికల అధికారులకు సెక్టార్ ల వారీగా బాధ్యతలు అందించి, ఓటర్లను వారి గృహాల్లో కలిసి ఓటు హక్కు వినియోగం గురించి ముందుగానే తెలియజేయాలని ఆర్.ఓ సూచించారు. ఓటర్ల గృహాలను మార్క్ చేస్తూ నిర్దిష్టమైన రూట్ మ్యాప్ ను ముందస్తుగా రూపొందించుకునిప్రణాళి కాబద్ధంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

## జనసంద్రంగా మారిన శెట్టిగుంట

## రోడ్డు! మహేష్ వర్మ ప్రభంజనం.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శెట్టిగుంట రోడ్డులో జరిగిన కాన్వార్సింగ్ లో మహేష్ వర్మకు భారీగా ప్రజాధరణ లభించింది. ఈ కార్యక్రమంలో మహేష్ వర్మ తో పాటు కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి సోమా గోపాల్, ఎంపీ అభ్యర్థి నక్కా దినేష్ యాదవ్, నాగార్జున, మల్లికార్జున శర్మ, దివ్యతేజ వర్మ, సుమతి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

**FORMAT C-1**

**This may be published in Newspaper and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of Poll**

**Format C-1**

***(for candidate to publish in Newspapers, TV)***

**Declaration about criminal cases**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation &Ors VsUnion of India &Anr.)*

Name and address of Candidate: **INTURI NAGESWARA RAO S/o Late INTURI SUBBARAO, 5-32, Nekunampuram Alias Pokur, Voletivaripalem Mandal, S.P.S.R.Nellore District, Andhra Pradesh State - Pin: 523113.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidate should write "independent" here)

Name of Election : **Election to the Legislative Assembly of. ANDHRAPRADESH(State)**

*Name of Constituency: **_109-KANDUKUR Assembly constituency.**

I **INTURI NAGESWARA RAO**(Name of candidate) , a candidate for the above mentioned election, declare for public information the following details about the my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case (S) | Section (S) of Acts concened and brief description of offence (S) |
|---|---|---|---|---|
| 1 | Judicial First-class Magistrate, Addanki. | FIR No.220/2023 Martur P.S. Dt. 19-09-2023 | Pending | Sec 143,188,341,&149 IPC Unlawful assembly,common object disobedience, wrongful restraint |
| 2 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO. 122/2023 KANDKUR TOWN P.S, Dt.11-9-2023, | Pending | Sec 151 Cr.P.C Apprehension of commitment of offence |
| 3 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO 104/2023 KANDUKUR TOWN P.S Dt 4/8/2023 C.C.No. 876/2023 | Summons | Sec 341, 188 R/w 34 IPC, 30 PA-1861 unlawful assembly, ccommon object disobedience, wrongful restraint |
| 4 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO.99/2023 ULAVAPADU P.S Dt. 01/8/2023 | Pending | Sec 341,506 R/W 34 IPC unlawful assembly, ccommon object disobedience, wrongful restraint |
| 5 | ADDL Junior civil judge court, Kandukur | FIR NO. 32/2023 KANDKUR TOWN P.S Dt. 17/2/2023 C.C.No. 927/2023 | Summons | Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assembly, wrongful restraint |
| 6 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO 6/2023 Dt. 7/1/2023 KANDUKUR TOWN P.S C.C.No. 189/2024 | Summons | Sec 143,188,283, 286,R/w 149 IPC unlawful assembly,obstruction of public way, rash, negligent endanger to human life, disobedience, wrongful restraint |
| 7 | VII Add'l District & secessions judge court, ONGOLE | CRIME NO.203/2022 KANDUKUR TOWN P.S Dt. 28-12-2022 SC.SPL NO. 71/2023 | Pending | Sec 304-II R/w 34 IPC R/w Sec 3 to 5 of SC,ST (prevention) act Causing death due to stamped in a road show and allegation of SC ST cast Atrocity |
| 8 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO. 156/2022 KANDKUR TOWN P.S Dt.25-08-2022 C.C.No. 167/2023 | Pending | Sec 143,188,290, 341,&149 IPC Public nuisance unlawful assembly,wrongful restraint |
| 9 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO 49/2024 17-4-2024 KANDUKUR TOWN P.S | Pending | Sec 171 (E) IPC, & 123(3) R/w136(2) (b) of R.P.Act Allegation of bribe and using race, caste, community or language for thepurpose of seekingvotes. |
| 10 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO. 137/2013 KANDUKUR TOWN P.S. 13-07-2013 | Pending | Sec 107 of Cr.P.C. Unlawful assembly, Apprehension of commitment of offence |
| 11 | ADDL Junior civil judge court, Kandukur | CRIME NO.06/2020 KANDKUR TOWN P.S. | Pending | Unlawful assembly, Apprehension of commitment of offence |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |
| NOT APPLICABL | Not Applicable | Not Applicable | Not Applicable |

I have given full and up to date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraph (5) and (6).

**Sd/- INTURI NAGESWARA RAO, Kandukur.**

## .1500 కోట్ల డెవలప్మెంట్ విజన్ తో అడుగులు ముందుకు - వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్ )** రానున్న ఐదేళ్లలో రూరల్ నియోజకవర్గాన్ని 1500 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేయడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. . తాను కేవలం ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, సంపాదన కోసం మాత్రం కాదని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, 19 డివిజన్ ఇన్చార్జ్ పచ్చ రవి, జల్లి కుమార్, వారాల లక్ష్మీ నారాయణ, పార్టీ ముఖ్య నాయకులు కొండేటి శివారెడ్డి, కొండేటి రఘురాం రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జల్దీ పద్మాకర్, పి మల్లి, శివ, ఎం గిరి, కామేశ్వరమ్మ, అనితమ్మ, ఎం విజయమ్మ, తదితరుల తోపాటు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిల అరెస్టు

## నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు క్రైమ్ ( మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలో ఇటీవల సంచలనం కలిగించిన యువకుడి హత్య కేసులో ముద్దాయిలను వేదాయపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్ పి శ్రీనివాసులు రెడ్డి వివరాలను వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో సీఐ పీవీ నారాయణ, ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది గోపాల్, మహేష్ పాల్గొన్నారు.

## కలువాయ గ్రామ పంచాయతీ లో ఉధృతంగా టీడీపీ ఇంటి ఇంటి ప్రచారం



**కలువాయ మేజర్ న్యూస్** కలువాయ గ్రామపంచాయతీలో ఉధృతంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారంముమ్మరం చేశారు. తవెంకటగిరి తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని కోరారు. బీసీల ఐక్యంగా పార్టీకి అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ సర్పంచ్ చల్ల ఇందిరా, పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ చల్లా రఘురామిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు చల్లా బుజ్జి రెడ్డి,, నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు, శివారెడ్డి, సోమయాదవ్, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున యాదవ్, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.